Movie: Aarya2 (2009) Song: Karige Loga (D-Plugged) Lyricist: Vanamaali

Singers: Sagar Music Director: Devi Shri Prasad

---

కరిగేలోగా ఈ క్షణం గడిపేయాలీ జీవితం శిలగా మిగిలే నా హృదయం సాక్షిగా

కనులైపోయే సాగరం అలలై పొంగే జ్ఞాపకం కలలే జారే కన్నీరే చేరగా

గడిచే నిమిషం గాయమై ప్రతి గాయం ఓ గమ్యమై ఆ గమ్యం నీ గురుతుగా నిలిచే నా ప్రేమా|| కరిగేలోగా ||

పరుగులు తీస్తూ అలసిన ఓ నది ఇరు తీరాల్లో నేను దేనికి చేరువ కాను

నిదురను దాటి నడిచిన ఓ కల నేను ఇరు కన్నుల్లో దేనికి సొంతం కాను

నా ప్రేమే నేస్తం అయిందా నా సగమేదో ప్రశ్నగ మారిందా

నేడీ బంధానికి పేరుందా ఉంటే విడదీసే వీలుందా || కరిగేలోగా ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy